# కాలిఫోర్నియా 2020 సాధారణ ఎన్నికలలో ఓటు ఎలా వేయాలి

## సిద్ధం అవ్వండి

ఓటు వేయడానికి మీరు ఇప్పటికే నమోదు చేసుకొని ఉంటే, మీ సమాచారం అంతా సరిగ్గా ఉందని నిర్ధారించుకునేందుకు voterstatus.sos.ca.gov కి వెళ్ళండి. మీ చిరునామా, ఇమెయిల్ చిరునామాలను పరిశీలించండి, మరియు అనువదించబడిన ఎన్నికల సమాచారాన్ని పొందాలని కోరుకుంటే దానిని సూచించండి.

మీరు నమోదు చేసుకోకపోతే, registertovote.ca.gov లో ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవచ్చు లేదా డిఎంవి, పోస్ట్ ఆఫీస్, లైబ్రరీ, లేదా మీ కౌంటీ ఎన్నికల కార్యాలయంలో ఫారంను తీసుకోండి. మీరు గడువు తేదీని మిస్ అయితే ఎన్నికల రోజు వరకు లేదా ఆ రోజున కూడా నమోదు చేసుకోవచ్చు.

## గృహం నుండి ఓటు వేయటం



మీరు అక్టోబర్ 19 నాటికి నమోదు చేసుకొని ఉంటే, మీరు మీ బ్యాలెట్‌ని మెయిల్ లో అందుకుంటారు. మీ బ్యాలెట్‌ని నింపండి, మరియు సంతకం చేసి తేదీ వేశారని నిర్ధారించుకొని, దానిని సీల్ చేయండి.

మీరు దాన్ని మెయిల్ ద్వారా తిరిగి పంపవచ్చు. పోస్టేజ్ అవసరం లేదు! అది నవంబర్ 3వ తేదీ కంటే ముందే పోస్ట్-మార్క్ చేయబడినదని నిర్ధారించుకోండి.



మీరు దాన్ని మీ కౌంటీ ఎన్నిక కార్యాలయము లేదా ఏదైనా పోలింగ్ స్థలము లేదా ఓటు కేంద్రములో వదలవచ్చు. చాలా కౌంటీలలో అక్టోబర్ మొదటి నుండి ప్రారంభించి సురక్షితమైన డ్రాప్ బాక్సులు అందుబాటులో ఉంటాయి.

## వ్యక్తిగతంగా ఓటు వేయటం

ఎన్నికలు జరిగే తేదీ **మంగళవారము, నవంబర్ 3, 2020. ఉదయం** 7 గంటల **నుండి రాత్రి** 8 గంటల వరకు పోల్స్ తెరువబడి ఉంటాయి. మీ పోలింగ్ స్థలాన్ని ఇక్కడ చూడవచ్చు: sos.ca.gov/elections/polling-place



శనివారం, అక్టోబర్ **31, 2020** నుండి ప్రారంభించి వ్యక్తిగతంగా ఓటింగ్ చాలా కౌంటీలలో అందించబడుతుంది, మరియు కొన్నిటిలో వ్యక్తిగతంగా ఓటింగ్ ఇంకా ముందే అందించబడుతుంది. మీ స్థానిక ఎన్నికల కార్యాలయంలో దీని గురించి తెలుసుకోండి. ముందస్తు ఓటింగ్ ప్రదేశాలు & డ్రాప్-బాక్సుల గురించి ఇక్కడ చూడవచ్చు: caearlyvoting.sos.ca.gov

ఈ విధానాన్ని సాధ్యమైనంత సులభతరం చేయడానికి, మీరు మెయిల్ ద్వారా బ్యాలట్‌ను అందుకొని ఉంటే, మీతో దాన్ని తీసుకురావడానికి ప్రయత్నించండి.

55 Columbus Avenue, San Francisco, CA 94111 | T (415) 896-1701 | www.advancingjustice-alc.org